Dhaatri Mothers Milk Bank & CLMC | SUSHENA HEALTH FOUNDATION | FERNANDEZ FOUNDATION | NILOUFER | ONGC Foundation | unicef for every child

# Invitation of Inauguration

## 1st South Asia LAMBCON 2021

Conference on Comprehensive Lactation Management, Milk Banking & Breastfeeding

▸ Conference ▸ Workshop ▸ Aaryajanani

**Saturday, 13th November, 2021 at 7.30PM**

**Venue**

**Hotel Marriott, Lower Tank Bund Road, Hyderabad, Telangana, India**



### CHIEF GUEST

**Smt. Dr. Bharati Pravin Pawar**
Hon'ble Union Minister of Health and Family Welfare
Govt. of India

### MENTOR, GUIDE & PHILOSOPHER



**Dr. Sukumar**
All India
Organising Secretary
SAKSHAM

### CHAIR PERSON



**Sri. LV Subramanyam, IAS**
Former Chief Secretary
of Andhra Pradesh, Govt. of AP

### GUESTS OF HONOUR



**Smt. Karuna Vakati, IAS**
Commissioner of Health
and Family Welfare
Govt. of Telangana



**Smt. Dr. Alka Mittal**
Trustee, ONGC Foundation,
Director - HR,
ONGC

### SPECIAL GUESTS



**Dr. Vikas Bhatia**
Executive Director
AIIMS, Hyderabad



**Dr.K.Ramesh Reddy**
Directorate of Medical Education
Telangana

### CHIEF PATRONS



**Dr. AVS Durgaprasad**
Independent Director
Nagarjuna Constructions



**Sri. Prasad Tipparaju**
Director
NTT DATA

### INVITED BY



**Dr. J Kumutha**
Organising
Chairperson
Lambcon - 2021



**Dr. Pramod G**
Co-Organising
Chairperson
Lambcon - 2021



**Dr. Santhosh Kumar Kraleti**
Organising Secretary
Lambcon - 2021



**Dr C Suresh Kumar**
Chairperson
Reception
Committee
Lambcon - 2021



**Dr. Srinivas Murki**
Co-Organising Secretary
Lambcon - 2021



**Dr. K Durga Bhavani**
Co-Organising Secretary
Lambcon - 2021



**Dr. Sushma Nanjia**
Co-Organising Secretary
Lambcon - 2021

*Note: Please take your seats by 7.15 PM*

**Executive Director Dr Vikas Bhatia attended The 1st South Asian Conference on Breastfeeding, Comprehensive Lactation Management and Milk Banking (LAMB-CON) as Co-Chair along with Dr. Bharati Pravin Pawar , Union Minister of State, Ministry of Health and Family Welfare.**

ఈనాడు
epaper.eenadu.net

## భగవంతుని రూపం అమ్మ : కేంద్ర మంత్రి



జ్యోతి వెలిగిస్తున్న భారతి ప్రవీణ్ పవార్

కవాడిగూడ, న్యూస్‌టుడే: భగవంతుడు ఇంటింటికి వెళ్లేందుకు వీలులేక అమ్మ రూపంలో అవతరించాలని కేంద్ర కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. శనివారం మారియట్ హోటల్‌లో సుశేషణ హెల్త్ ఫౌండేషన్, ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ ఆసియా లాంబ్‌కాన్-2021 తల్లి పాల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ అమ్మలేనిదే లోకం లేదన్నారు. ఏపీ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించగా ఓఎన్‌జీసీ ఫౌండేషన్ ట్రస్టీ అల్కామిత్తల్, ఏయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా, రాష్ట్ర సామాజిక న్యాయం సాధికారికత మంత్రిత్వ సలహాదారు డా.సుకుమార్, ధాత్రి ఫౌండేషన్ స్థాపకుడు డా.సంతోష్‌కుమార్, డా.దుర్గాభవాని పాల్గొన్నారు.

Date : 14/11/2021 EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo :




తల్లి పాల ప్రాముఖ్యతపై బ్రోచర్‌ను రిలీజ్ చేస్తున్న కేంద్ర మంత్రి భారతి పవార్

# శిశువుకు తల్లి పాలతోనే ఆరోగ్యం

- కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవిన్ పవార్

**పద్మారావునగర్, వెలుగు:** శిశువుకు తల్లి పాలె రక్ష అని, డబ్బా పాల కంటే తల్లి పాలలోనే ఎన్నో పోషకాలుంటాయని కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవిన్ పవార్ అన్నారు. శనివారం రాత్రి లోయర్ ట్యాంక్‌బండ్ లోని మారియట్ హోటల్‌లో ధాత్రి మిల్క్ బ్యాంక్, సుషేనా హెల్త్ ఫౌండేషన్, ఫెర్నాండెజ్ హాస్పిటల్, యునిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ల్యాంబ్ కాన్-2021 కాన్ఫరెన్స్‌కు ఆమె చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతి పవార్ మాట్లాడుతూ.. హ్యూమన్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు వల్ల తల్లి పాలు లేని లోటు శిశువులకు ఉండదన్నారు. హ్యూమన్ మిల్క్ బ్యాంకులను మొదటిసారిగా ప్రవేశపెట్టిన సంస్థలను ఆమె అభినందించారు. మిల్క్ బ్యాంక్ ఉద్యమంలో నిలోఫర్, ఎయిమ్స్ లాంటి హాస్పిటల్స్ భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. మిల్క్ బ్యాంక్ , తల్లి పాల ఆవశ్యకతను వివరించే బ్రోచర్‌ను ఆమె రిలీజ్ చేశారు. అనంతరం ల్యాంబ్ కాన్ చైర్మన్, ఏపీ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం, హైదరాబాద్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, ఎన్ టీటీ డేటా డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ సంతోష్ తదితరులు ప్రసంగించారు. 3 రోజుల పాటు జరిగే ఈ వర్క్‌షాప్ కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

V6 వెలుగు Sun, 14 November 2021
https://epaper.v6velugu.com/c/64325900




# బ్రెస్ట్ ఫీడింగ్ జాతీయ ఉద్యమంగా మారాలి

**తల్లిపాల ప్రాధాన్యతను చాటిచెప్పాలి**

**• లాంబ్‌కాన్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి భారతిప్రవీణ్‌పవార్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

తల్లిపాలపై అవగాహన కల్పించాలని, తల్లి పాల ప్రాధాన్యత చాటిచెప్పడంతోపాటు బ్రెస్ట్‌ఫీడింగ్ జాతీయ ఉద్యమంలా మారాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. శనివారం నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన లాంబ్‌కాన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ.. అమ్మ ఏ స్కూల్‌కు వెళ్లలేదని, చదువుకోకపోయినా ప్రకృతిని చూసి తను నేర్చుకుని బిడ్డకు నేర్పిస్తోందని అన్నారు. 'హెల్త్ ఫర్ ఆల్' పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. హైదరాబాద్‌కు ఎంతో చరిత్ర ఉందని, వ్యాక్సిన్ తయారీలోనూ హైదరాబాద్ పాత్ర ఉందని గుర్తుచేశారు. లాంబ్‌కాన్ రిసెప్షన్ కమిటీ చైర్మెన్ డాక్టర్ పి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. చరిత్రకు మారుపేరైన హైదరాబాద్ నగరంలో మొదటి సారిగా లాంబ్‌కాన్ జరగడం గర్వంగా ఉందన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో లాక్టేషన్, మిల్క్ బ్యాంకింగ్, బ్రెస్ట్ ఫీడింగ్ గురించి డాక్టర్లు, నర్సులు, మహిళలు చాలా మంది నిపుణులు చర్చించనున్నారని తెలిపారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియ మాట్లాడుతూ.. పిల్లలకు తల్లి పాలివ్వకపోవడంతోపాటు ఆహార అలవాట్లు మారడంతో తీవ్రమైన సమస్యలు వస్తున్నాయని అన్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సలహాదారులు డాక్టర్ సుకుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం, నియోనెటాలజిస్ట్ డాక్టర్ కుముద్, లాంబ్‌కాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ తల్లి ప్రాధాన్యత వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ అల్లాడి వెంకటేష్‌ను కేంద్ర మంత్రి భారతి పవార్ సన్మానించారు. దీంతోపాటు మిల్క్ బ్యాంకింగ్ నిర్వహణ, అనేక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. డాక్టర్ మూర్తి శ్రీనివాస్, మీడియా కో-ఆర్డినేటర్ డాక్టర్ మంచుకొండ రంగయ్య డాక్టర్ దుర్గభవాని, 350మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు.



navatelangana.com




తల్లి పాల ప్రాముఖ్యతపై బ్రోచర్‌ను రిలీజ్ చేస్తున్న కేంద్ర మంత్రి భారతి పవార్

# శిశువుకు తల్లి పాలతోనే ఆరోగ్యం

- కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవిన్ పవార్

**పద్మారావునగర్, వెలుగు:** శిశువుకు తల్లి పాలె రక్ష అని, డబ్బా పాల కంటే తల్లి పాలలోనే ఎన్నో పోషకాలుంటాయని కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవిన్ పవార్ అన్నారు. శనివారం రాత్రి లోయర్ ట్యాంక్‌బండ్ లోని మారియట్ హోటల్‌లో ధాత్రి మిల్క్ బ్యాంక్, సుషేనా హెల్త్ ఫౌండేషన్, ఫెర్నాండెజ్ హాస్పిటల్, యునిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ల్యాంబ్ కాన్-2021 కాన్ఫరెన్స్‌కు ఆమె చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతి పవార్ మాట్లాడుతూ.. హ్యూమన్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు వల్ల తల్లి పాలు లేని లోటు శిశువులకు ఉండదన్నారు. హ్యూమన్ మిల్క్ బ్యాంకులను మొదటిసారిగా ప్రవేశపెట్టిన సంస్థలను ఆమె అభినందించారు. మిల్క్ బ్యాంక్ ఉద్యమంలో నిలోఫర్, ఎయిమ్స్ లాంటి హాస్పిటల్స్ భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. మిల్క్ బ్యాంక్ , తల్లి పాల ఆవశ్యకతను వివరించే బ్రోచర్‌ను ఆమె రిలీజ్ చేశారు. అనంతరం ల్యాంబ్ కాన్ చైర్మన్, ఏపీ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం, హైదరాబాద్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, ఎన్ టీటీ డేటా డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ సంతోష్ తదితరులు ప్రసంగించారు. 3 రోజుల పాటు జరిగే ఈ వర్క్‌షాప్ కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

V6 వెలుగు Sun, 14 November 2021
https://epaper.v6velugu.com/c/64323213

# వ్యాక్సిన్ పంపిణీలో హైదరాబాద్‌ది కీలక పాత్ర: కేంద్రమంత్రి

ముషీరాబాద్, నవంబర్ 13: త్వరితగతిన దేశానికి కరోనా వ్యాక్సిన్ అందించడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషించిందని కేంద్రం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీప్రవీణ్ పవార్ అన్నారు. భారత్ బయోటిక్ వ్యాక్సిన్ తయారీ కోసం బాగా పని చేస్తోందని, కరోనాను ఎదుర్కోవడానికి వైద్యులు, శాస్త్రవేత్తలు గొప్పగా పని చేశారని ప్రశంసించారు. శనివారం హైదరాబాద్ మారియటల్‌లో జరిగిన దక్షిణాది మొదటి లామ్ కాన్ వైద్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏపీ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, సాంఘిక సంక్షేమ శాఖ సలహాదారు డాక్టర్లు సుకుమార్, రమేశ్‌రెడ్డి, ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా, ఓఎన్‌జీసీ డైరెక్టర్ అల్కా మిట్టల్, సంతోష్ పాల్గొన్నారు.



# తల్లిపాల బ్యాంకులు దేశంలో మరిన్ని రావాలి

## ● డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్

**హైదరాబాద్ సిటీ, నవంబర్ 13 (ఆంధ్ర జ్యోతి)**: హైదరాబాద్ ఎన్నో చారిత్రిక సంఘటనలకు రూపమిచ్చిందని, ఇదే నగరంలో ప్రారంభించిన మదర్స్ మిల్క్ బ్యాంక్ దేశవ్యాప్తంగా వ్యాపించి చరిత్ర సృష్టించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ యూనియన్ మెంబర్ డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ అన్నారు. సుశేనా హెల్త్ ఫౌండేషన్, ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్, సీఎంఎంసీ సంయుక్తంగా హోటల్ మారియట్‌లో ఏర్పాటు చేసిన సౌత్ ఏషియా లాంబ్‌కాన్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లిపాల శ్రేష్ఠతను వివరించే సావనీర్‌ను ఆవిష్కరించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా, సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ మినిస్ట్రీ సలహాదారు డాక్టర్ సుకుమార్ కె, డాక్టర్ ప్రసాద్ తిప్పరాజు, డాక్టర్ సుకుమార్, ఎల్‌వీ సుబ్రమణ్యం, పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.